యథేచ్ఛగా అక్రమ గ్రావెల్ రవాణా

రెవెన్యూ అధికారులు ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డు తొలగించి మరీ గ్రావెల్ తోలకం

విశాలాంధ్ర-కలువాయి : మండలంలోని వెంకటరెడ్డి పల్లి నేషనల్ హైవే జంక్షన్ వద్ద సర్వే నంబర్ 365 నందు రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిగా బోర్డు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూమికి సమీపంలో ఆనుకొని ఉన్న కొందరు కూటమి నాయకులు ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు తొలగించి ఆదివారం మాదన్న గారి పల్లి వద్ద నుంచి ట్రాక్టర్లతో గ్రావెల్ అక్రమ రవాణా చేసి ప్రభుత్వ భూములు లో ఏర్పాటు చేసిన బోర్డు తొలగించి లెక్కచేయకుండా భూ అక్రమ దారులు అక్రమ గ్రావెల్ తోలుతున్నారు. రెవెన్యూ అధికారులకు తెలిసిన తెలినట్టు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నత అధికారులు దృష్టి సారించి భూ, గ్రావెల్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

సోమవారం 29 సెప్టెంబరు, 2025 | 4 పేజీలు

హోటల్ పరిశ్రమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

: ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు : హోటల్ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని, ఈ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.ఆదివారం కందుకూరు పట్టణంలోని ఆదిత్య గ్రాండ్ హోటల్‌లో జరిగిన ప్రకాశం జిల్లా హోటల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో పర్యాటక, ఆతిథ్య రంగాలను ప్రోత్సహించడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పర్యాటక రంగానికి పరిశ్రమగా గుర్తించడమే దీనికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం ఇప్పటికే జీఎస్టీని తగ్గించడం ద్వారా వ్యాపారులకు కొంత ఊరట కల్పించిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో సౌర, పవన విద్యుత్‌ను ప్రోత్సహించడం ద్వారా విద్యుత్ ఛార్జీలను

జీఎస్టీ 2.0 ఫలాలు చివరి వినియోగదారునికి అందాలి: లంకా దినకర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ప్రజలకు మేలు చేయాలనే గొప్ప లక్ష్యంతో ప్రభుత్వాలు తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 ఫలాలు చివరి వినియోగదారుని వరకు అందించడం మనందరి సామాజిక బాధ్యత అని 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ అన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని లలిత కన్వెన్షన్ సెంటర్‌లో నెల్లూరు చార్టెడ్ అకౌంట్స్, ట్యాక్స్ బార్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో లంకా దినకర్ మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వాలు అమలుచేస్తున్న జీఎస్టీ సంస్కరణలను వారికి సంపూర్ణంగా అందించడం సామాజిక, నైతిక బాధ్యతగా ఆయన చెప్పారు. వ్యాపారులు, ఆడిటర్లు, అధికారులు, ట్రేడ్ యూనియన్లు అందరూ సమన్వయంతో జీఎస్టీ ఫలాలు ప్రజలకు చేరువ చేయాలని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ సాధనే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టి ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కల్పించినట్లు చెప్పారు. నాలుగు రకాలుగా ఉన్న పన్ను విధానాన్ని కేవలం రెండు రకాల కే పరిమితం చేశారని, దీంతో 90శాతం మంది ప్రజలకు కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. అన్ని వస్తువుల ధరలు అందుబాటు ధరల్లోకి వచ్చినట్లు చెప్పారు. ఈ ఆర్థిక వెసులుబాటును ప్రతిఒక్కరికి అందించాలన్నదే ప్రభుత్వాల లక్ష్యమన్న లంకా దినకర్, వ్యాపారులు జీఎస్టీ సంస్కరణల అమలులో నిబంధనలు ఉల్లంఘిస్తే యాంటి ప్రాఫిటింగ్ చట్టం ప్రకారం కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. వస్తుసేవలకు సంబంధించి క్రయవిక్రయాలపై వినియోగ దారుల ఫిర్యాదుల కోసం 1915 టోల్‌ఫ్రీ నెంబరును ఏర్పాటుచేసినట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. జీఎస్టీ 2.0 వలన రాష్ట్ర ప్రభుత్వానికి 8వేల కోట్ల వరకు ఆదాయం తగ్గుతున్నా కూడా ప్రజలకు మేలు చేకూర్చేందుకు ఆ నష్టాన్ని భరిస్తూ జీఎస్టీని అమలు చేసేందుకు సీఎం చంద్రబాబునాయుడు ముందుకొచ్చారన్నారు. శాసనసభలో కూడా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన మొదటి సీఎం చంద్రబాబు అని కొనియాడారు. 2047 స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికే సూపర్‌సిక్స్ హామీలను విజయవంతంగా అమలు చేశారని, ఇదే స్ఫూర్తితో జీఎస్టీ ఫలాలు ప్రజలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు లంకా దినకర్ చెప్పారు. సూపర్ జి ఎస్ టి.. సూపర్ సేవింగ్స్ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వ్యాపారులు, చార్టెడ్ అకౌంటెంట్లతో జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, జీఎస్టీ జాయింట్ కమిషనర్ వై కిరణ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ ఎం సత్యప్రకాష్, నెల్లూరు చార్టెడ్ అకౌంట్స్ అసోసియేషన్ ఛైర్‌పర్సన్ యస్ హిమహాసిని, ట్యాక్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వివిఎం సుబ్బారావు, కందుకూరు సత్యనారాయణ, పలువురు వ్యాపారులు, చార్టెడ్ అకౌంటెంట్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జిల్లావ్యాప్తంగా రౌడీషీటర్లకు, నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసు అధికారులు.ప్రజా శాంతికి భంగం కలిగిస్తే సహించేది లేదు. ఎవ్వరిని ఉపేక్షించంపద్ధతులు మార్చుకోండి. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి. మహిళలు, బాలికలపై అత్యాచారాలకు, వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. జిల్లాలో నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించి వీటిని అరికట్టే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ప్రజలకు పలు హెల్ప్ లైన్లు అందుబాటులో ఉన్నాయని, రౌడీయిజం చేస్తే నిముషాలలోనే పోలీసుల దృష్టికి చేరుతుందని, అందుకు తగ్గట్టుగానే పోలీసుల ప్రతి చర్యలు కూడా అదే స్థాయిలో ఉంటాయని జిల్లా యస్పి హెచ్చరికలు జారీ చేశారు.జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, జిల్లా యస్పిఆదేశాల మేరకు, ఆదివారం జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీషీటర్లకు నేరచరిత్ర నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించిన నెల్లూరు పోలీసులు.రౌడీ, కే డి, డీసీ కదలికలపై పటిష్ట నిఘా ఉంచామన్నారు. ప్రజా శాంతికి ఏమాత్రం భంగం కలిగిస్తే పీడీ -యాక్ట్ లు ఓపెన్ చేస్తామన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలకు లోబడి నడుచుకోవాలినేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన ప్రణాళికలు రూపకల్పన. మారుమూల ప్రాంతాల సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసాము. బీట్లు పటిష్టంగా అమలు పరుస్తున్నాము. ప్రశాంత జిల్లాగా ఉంచుతూ, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసుల విధులు నిర్వహిం చాలి.గతంలో నేరాలకు పాల్పడిన ముద్దాయిలపై నిఘా పెంచామన్నారు. నేర ప్రవర్తనను మానుకొని ప్రజలతో సహేతుకంగా మెలుగుతూ ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా జీవించాలని నేరాలకు పాల్పడి జీవితాలను సర్వనాశనం చేసుకోవద్దని జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేకకార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.మీ ప్రాంతాలలో ఏదైనా అల్లర్లు, గొడవలు జరిగితే వెంటనే సదరు సమాచారాన్ని డయల్ 112 కి గానీ, దగ్గరలోని పోలీస్ పోలీస్ స్టేషన్ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచనలు చేశారు.

చంద్రబాబు అక్రమ వసూళ్లకు రెగ్యులేటరీ కమీషన్ కళ్లెం

మాజీ మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఏపీఈఆర్సీ తన అనుమతి లేకుండా విద్యుత్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారం మోపినందుకు ప్రభుత్వానికి ఏపీఈఆర్సీ తలంటితే సిగ్గుపడాల్సిందిపోయిట్రూ డౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తున్నట్లుగా ఎల్లో మీడియా ద్వారా చంద్రబాబు ప్రచారం చేసుకోవడం ఆయన దివాలాకోరుతనంకు నిదర్శనమని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రూడౌన్ వల్ల వినియోగదారులకు వెనక్కివ్వాల్సిన రూ.923.55 కోట్లను తాను ఉదారంగా తగ్గిస్తున్నట్లు చెప్పుకోవడానికి సిగ్గులేదా అని ప్రశ్నించారు. నెల్లూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చిందే కాకుండా, సీఎం అయిన ఏడాదిలోనే ప్రజలపై చంద్రబాబు రూ.19 వేల కోట్ల విద్యుత్ భారం మోపాడని ధ్వజమెత్తారు. ఆయన ఇంకా ఏమన్నారంటే కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలో ప్రజల నుంచి అక్రమంగా వసూలు చేసిన మొత్తంలో రూ.923.55 కోట్లను ప్రజలకు వెనక్కి ఇవ్వాలని ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) డిస్కంలను ఆదేశించింది. తమ అనుమతి లేకుండా విద్యుత్ ఛార్జీల రూపంలో ప్రజల నుంచి అక్రమంగా వసూలు చేయడంతో ఏపీ ఈఆర్సీ మొట్టికాయలు వేసింది. దీంతో ప్రభుత్వం వెనక్కి ఇచ్చి తీరాల్సిన పరిస్థితి ఎదురైంది. కానీ అక్రమంగా దోచుకున్న డబ్బును వెనక్కి ఇవ్వడం కూడా

2లో

అక్కంపేటలో వేమాలమ్మ దేవతకు పొంగళ్ళు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం అక్కంపేట గ్రామ దేవత వేమాలమ్మకు ఆదివారం నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి పొంగళ్ళు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామ దేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను తీర్చుకున్నారు. భక్తులు టెంకాయలు కొట్టి భక్తిని చాటుకున్నారు. అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, షబ్బీర్ భాయ్, శ్రీనివాసులు రెడ్డి, శ్రీహరి రెడ్డి, దొడ్ల శ్రీనివాసులు రెడ్డి పెద్ద ఎత్తున గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుక

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: స్వాతంత్ర సమర యోధుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా, విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించినట్లు, న్యాయవాది, సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశానికి స్ఫూర్తి ప్రదాత విప్లవ వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. స్వాతంత్ర సాధన కోసం ప్రాణాలు తృణప్రాయంగా అర్పించిన విప్లవ వీరుడు ఆయనని తెలిపారు. నన్ను చంపవచ్చు కానీ, నా ఆలోచనలను చంపలేరు, వాళ్లు నా శరీరాన్ని నాశనం చేయవచ్చు కానీ, స్వేచ్ఛ జన్మహక్కు అని చాటిన మహోన్నత వ్యక్తి ఆయనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయికిరణ్, ముస్తాఫ్, సూరజ్, మహీధర్, నదీప్ అశోక్ తదితరులు పాల్గొనినట్లు తెలిపారు.

కృష్ణపట్నం తీరంలో స్నానాలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: కృష్ణపట్నం గ్రామం సమీపంలో ఉన్న సముద్రం తీరంలో ఆదివారం పలుకు గ్రామాలకు చెందిన వారు సముద్ర స్నానాలు చేశారు. దసరా సెలవులు పాఠశాలలకు ఇవ్వడం, పైగా ఆదివారం కావడంతో షికారుగా సముద్ర తీరం కు వెళ్లి ఆనందంగా బంగాళాఖాతంలో స్నానాలు చేశారు. జిల్లా కేంద్రానికి కేవలం 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ తీరంలో ప్రతిరోజు అనేకమంది వచ్చి ఎక్కడ బీచ్లో కాసేపు పర్యటించి అనంతరం స్నానాలు చేసి వెళ్తుంటారు. అయితే ఇక్కడ పర్యాటకులకు ఇబ్బంది లేకుండా కృష్ణపట్నం ఎస్సై శ్రీనివాసరెడ్డి పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు.

స్కంద మాత అలంకారంలో శక్తి భ్రమరాంబిక దేవి

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణం శ్రీ దుర్గా భ్రమరాంబా సమేత మల్లీశ్వర స్వామివార్ల ఆలయంలో ప్రధానార్చకులు శశి గురుకుల్ నేతృత్వంలో ఆరవ రోజు వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు.మూలవర్లకు అభిషేక, అష్టోత్తర పూజాదికాలు, నవావరణ పూజలు, హోమాలు, స్వామివార్లకు పల్లకీ సేవ తదితర పూజ క్రతువులు నిర్వహించారు. స్కంద మాతగా సాక్షాత్కరించిన ఆదిపరాశక్తి,భక్తి పారవశ్యంతో దర్శించుకున్న భక్తులు,తీర్థ ప్రసాదాలు అర్చకులు అందజేశారు.

విలేఖరి స్థల వివాదంపై ఎమ్మెల్యేతో ఐ వి సుబ్బారావు చర్చ

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరుపట్టణ పరిధిలోని కోవూరు రోడ్డు జనార్ధన కాలనీ ప్రాంతంలో గల దుర్గమ్మ దేవాలయ సమీపంలో ఉన్న ఆంధ్రజ్యోతి విలేకరి కొల్లూరి హరిబాబు స్థల వివాదం కబ్జా అంశంపై ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు స్థానిక జర్నలిస్టు సంఘాల నాయకులతో కలిసి ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తో సుదీర్ఘంగా చర్చించారు విలేకరి హరిబాబుకు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఆయన నిర్మాణం చేపట్టి ఉన్న వాస్తవం ఉందని వివరించారు కొంతమంది నాయకుల చూసిన మేరకు నిర్మాణాలను కోలగొట్టారని ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. జర్నలిస్టుకు న్యాయం చేయాలని పేర్కొన్నారు స్పందించిన ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలకు ముందు తన వద్దకు ఆ ప్రాంతంలోని వారు వచ్చి అర్జీ ఇచ్చారని నేను అసెంబ్లీ సమావేశాలు అయిపోయిన తదుపరి వస్తానని స్పష్టంగా పేర్కొన్నట్లు తెలిపారు.

వైసీపీ కార్యాలయంలో ఘనంగా గుర్రం జాషువా జయంతి కార్యక్రమం

విశాలాంధ్ర-కందుకూరు: మహాకవి, నవయుగ కవి చక్రవర్తి, కవి కోకిల,పద్మ విభూషణ్,కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత, శాసనమండలి సభ్యులు విశ్వ నరుడు గుర్రం. జాషువా 130వ జయంతి సభ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగినది. పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ అధ్యక్షత వహించగా పలువురు వక్తలు జాషువా సాహిత్య సేవలను కొనియాడారు. సమాజంలోని అసమానతలు, వివక్షతలు,దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సామాజిక దృక్పథంతో రచనలు కొనసాగించిన కవి యోధుడు జాషువా అని వక్తలు అభిప్రాయపడ్డారు. రాజు మరణించి ఒక తార నేలరాలే, సుకవి మరణించే ఒక తార గగనమెక్కే అని సమాజంలో కవి గౌరవాన్ని పెంచినవాడు. సమాజంలో అట్టడుగు అణగారిన వర్గ దళితున్ని కథానాయకునిగా తీసుకొని గబ్బిలం కావ్యం ద్వారా సందేశం ఇచ్చిన కవి, ప్రజల నాలుకలపై నర్తించే విధంగా సత్య హరిశ్చంద్రలోని కాటిసీను పద్యాలన వీనులవిందుగా రచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూతు కమిటీ కార్యదర్శి గణేశం గంగిరెడ్డి, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు వల్లూరి కోటేశ్వరరావు జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు చంద్రమౌళి, జిల్లా సెక్రెటరీ చీమల రాజా, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పాశం కొండయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ కార్యదర్శి చనమాల కోటేశ్వరావు, జిల్లా మున్సిపల్ సెక్రెటరీ నగళ్ల నారయ్య, ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ గేరా మనోహర్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు దగ్గుమాటి కోటయ్య, జిల్లా నాయకులు కూరపాటి వెంకట్రామిరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు యద్ద మాధవరెడ్డి, పట్టణ సీనియర్ నాయకులు చింతలపూడి సురేష్ బాబు, క్రిస్టియన్ మైనార్టీ సెల్లు నియోజకవర్గ అధ్యక్షులు ఉచ్చులూరి రవీంద్ర, డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు చింతలపూడి సుధాకర్, మైనారిటీ అధ్యక్షులు షేక్ రహీం, కన్వీనర్ కానాల ప్రసాద్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తుల్లూరి ఆదిలక్ష్మి, అంగనవాడి నియోజకవర్గ అధ్యక్షు రాలు దేవరకొండ ఆదిలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు వసంత లక్ష్మి, పట్టణ కార్యదర్శి షేక్ బికారి, సీనియర్ నాయకులు షేక్ దస్తగిరి భాష, సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డం రెడ్డి మదన్మోహన్ రెడ్డి, కన్వీనర్ కరేటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్‌లో ప్రపంచ రేబీస్ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ ఛైర్మన్ వాకాటి విజయకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ ఏఆర్ వి క్లినిక్ నందు ప్రపంచ రేబీస్ దినోత్సవం లూయిస్ పాశ్చర్ జ్ఞాపకర్థంగా ఆయన మరణించిన రోజైన ప్రతి సంవత్సరం సెప్టెంబరు 28న నిర్వహించడం జరుగుతుందని ఏఆర్ వి క్లినిక్ కన్వీనర్ బిరుదువోలు వెంకు రెడ్డి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కన్వీనర్ మాట్లాడుతూ మన నెల్లూరు జిల్లా లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు 1996లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో యాంటీ రేబిస్ వ్యాక్సిన్ సెంటర్ ను ప్రారంభించబడి 29 సంవత్సరాలు పూర్తి చేసుకోవటం చాలా సంతోషముగా ఉందని తెలియచేసారు. ప్రపంచ వ్యాప్తంగా ఒక సంవత్సరంలో సుమారుగా 60 వేల మందికి పైగా రేబిస్ వ్యాధితో మరణిస్తుంటే, అందులో సుమారు 20 వేల మంది మనదేశంలోనే రాబిస్ వ్యాధి తో మరణిస్తున్నారని మరణిస్తున్న వారిలో 15 సంవత్సరములు లోపు పిల్లలే అధికముగా ఉంటున్నారని తెలియచేసారు. నెల్లూరు రెడ్ క్రాస్ ఏఆర్ వి వ్యాక్సిన్ సెంటర్ లో యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ను రోజుకు 50 నుండి 60 మంది మరియు సంవత్సరానికి సుమారుగా 17 వేల మందికి వ్యాక్సినేషన్ అతి తక్కువ ధరతో చేస్తున్నామని తెలి పారు. వ్యాక్సినేషన్ సదుపాయం పొందుతున్న రోగులకు వ్యాక్సినేషన్ తో పాటు కుక్కల పట్ల తీసుకొనవలసిన జాగ్రత్తలు ఇతర జంతువుల ద్వారా రేబిస్ వ్యాధి సోకకుండా తీసుకొనవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కూడా కల్పిస్తున్నామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ఏ ఆర్ వి క్లినిక్ కమిటీ సభ్యులైన టువంటి రాఘవేంద్రరావు,పి .ఎల్లయ్య, బి .విజయ్ కుమార్ రెడ్డి, తిమ్మరాజు ఏ ఆర్ వి స్టాఫ్, పాల్గొన్నారు

ప్రతి ఒక్కరు మై టీడీపీ యాప్ డౌన్లోడ్ చేసుకోండి

నియోజకవర్గ ప్రొఫెషనల్ వింగ్ కన్వీనర్ పువ్వాడి మౌనిక

విశాలాంధ్ర-కందుకూరు : తెలుగుదేశం పార్టీకి సంబంధించిన తాజా వార్తలు, సమగ్ర సమాచారంతో "మై టీడీపీ" యాప్ మీ ముందుకు వచ్చింది. పార్టీకి సంబంధించి ప్రతి అప్డేట్‌ను ఇందులో మీరు పొందవచ్చు. అలాగే మీకు సంబంధించిన గ్రీవెన్స్‌ను ఈ యాప్ ద్వారా తెలియజేయవచ్చు. పార్టీ కొరకు మీరు చేసే ప్రతి పని, సోషల్ మీడియా ద్వారా గ్రౌండ్ లెవెల్లో మీ యాక్టివిటీస్ అన్నీ ఈ యాప్ ద్వారా అధిష్ఠానానికి తెలుస్తుంది.

హోటల్ పరిశ్రమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

(మొదటి పేజి తరువాయి) గణనీయంగా తగ్గించడానికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని, ఇది పరిశ్రమలకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. తక్కువ విద్యుత్ ఛార్జీలు రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులను ఆకర్షిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ముందుగా ప్రకాశం జిల్లా హోటల్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. అనంతరం హోటల్ యజమానులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వారి సమస్యలను సావధానంగా విన్న ఆయన, తాను స్వయంగా అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి సంబంధిత మంత్రులను కలిసి వినతిపత్రం అందజేస్తానని, సమస్యల పరిష్కారానికి పూర్తి బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఎన్నో ఏళ్లుగా నష్టాలు వచ్చినా పరిశ్రమను నమ్ముకుని ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్న హోటల్ యజమానుల సేవలను ఆయన అభినందించారు. రాష్ట్ర నలుమూలల నుంచి కందుకూరుకు విచ్చేసిన అసోసియేషన్ సభ్యులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి హోటల్ అసోసియేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం హోటల్స్ యజమానులు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ వసూళ్లకు రెగ్యులేటరీ కమీషన్ కళ్లెం

(మొదటి పేజి తరువాయి) ప్రజలకు మేలు చేస్తున్నట్టు ఎల్లో మీడియాలో కలరింగ్ ఇచ్చుకోవడం సిగ్గుపడాల్సిన అంశం. ట్రూ అప్ ఛార్జీలపై విచారణ జరిపిన విద్యుత్ నియంత్రణ మండలి డిస్కంలు చెప్పిన లెక్కలు, కొనుగోలు వ్యయంలో భారీ వ్యత్యాసం గుర్తించి క్రమంగా వసూలు చేసిన మొత్తంలో రూ. 923. 55 కోట్లను ప్రజలకు వెనక్కి ఇవ్వాలని ఆదేశించింది. అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఛార్జీలు పెంచనని ఎన్నికల్లో హామీ ఇచ్చిన చంద్రబాబు, కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఏడాదిలోనే విద్యుత్ రూ. 19వేల కోట్లు ఛార్జీలు పెంచడమే కాకుండా ఏపీ ఈఆర్సీ అనుమతి కూడా తీసుకోలేదు. విద్యుత్ ఛార్జీలు పెంచమని చెప్పి మాట తప్పిన కూటమి ప్రభుత్వం ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. దోచుకున్న సొమ్మును తిరిగివ్వాలని విద్యుత్ నియంత్రణ మండలి ఆదేశిస్తే దానికి ఎల్లో మీడియా రంగులద్ది చంద్రబాబుని జాకీలతో పైకి లేపుతోంది. వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ విద్యుత్ ఛార్జీలు పెంచి ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేయడం తప్ప, ఛార్జీలు తగ్గించి ట్రూ డౌన్ చేయడం లేదని, నేడు చంద్రబాబు హయాంలో ట్రూ డౌన్ చేస్తున్నట్టు గొప్ప ఘనతగా ఎల్లో మీడియా ప్రచారం చేస్తోంది. వైయస్సార్సీపీ హయాంలో ఏనాడూ ఏపీ ఈఆర్సీ నిబంధనలను అతిక్రమించి ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపనేలేదు. ప్రజల నుంచి ఒక్క రూపాయి కూడా లాక్కోవాలని ఆలోచించలేదు కాబట్టే చంద్రబాబులా మొట్టికాయలు తినలేదు. తప్పు చేసి అడ్డంగా దొరికిపోయి కూడా చంద్రబాబు ప్రజలకు మేలు చేస్తున్నాడని నమ్మించాలనుకోవడం దారుణం.

యూనిట్ పై 40 పైసలు అదనంగా వసూలు

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రతి నెలా యూనిట్‌కు రూ. 0.40 పైసలు చొప్పున అదనంగా డిస్కంలు వసూలు చేశాయి. ఇందులో ఎస్పీడీసీఎల్ రూ. 1,106.56 కోట్లు, సీపీడీసీఎల్ రూ. 614.86 కోట్లు, ఈపీడీసీఎల్ రూ. 1,065.76 కోట్ల చొప్పున ఇప్పటికే రూ. 2,787.18 కోట్లు వసూలు చేసేశాయి. ఈ మొత్తం నుంచి అనుమతించిన రూ. 1,863.64 కోట్లు పోగా.. మిగిలిన రూ. 923.55 కోట్లను ఈ ఏడాది నవంబర్ నెల బిల్లు నుంచి

నేడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరులో ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఉదయం 10 గంటలకు మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి యు.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ స్విస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా నిర్వహించే, ఈ శిబిరంలో మహిళలు, కిశోర బాలికలకు, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. కావున పొదలకూరు మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి కోరారు.

రాబిస్ వ్యాధికి ముందుస్తు టీకాలు చేయించుకోవాలి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: రాబిస్ వ్యాది ప్రాణాంతకమైన వ్యాధి కనుక ముందస్తుగా టీకాలు చేయించుకోవాలని ఏరియా పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎంతోటి చెన్నకేశవులుతెలిపారు. ఆదివారం ప్రపంచ రాబిస్ దినోత్సవం సందర్భంగా వలేటివారిపాలెం ప్రాంతీయ పశువైద్యాశాలలొ రాబిస్ టీకాల కార్యక్రమం పోకూరు పశు వైద్యాశాల డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిధిగా ఏరియా పశువైద్యాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎంతోటి చెన్నకేశవులు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబిస్ వ్యాధి ప్రాణం తకమైన వ్యాధి కనుక ముందస్తుగా టీకాలు చేయించుకోవాలని తెలిపారు. ఈ వ్యాధి కుక్కల నుండి మనుష్యులకు కూడా సంక్రమించే జూనోటిక్ వ్యాధి కనుక పెంపుడు కుక్కలకు మరియు వీధి కుక్కలకు తప్పనిసరిగా టీకాలు చేయించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పోకూరు డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ టీకాలు పశువైద్యాశాలలో ఎప్పుడు అందుబాటులోవుంటాయని, సంవత్సరానికి ఒకసారి ఈ టీకా చేయించుకుంటే ఎలాంటి అపాయము ఉండదని తెలిపారు. ఈ రోజు ఆదివారం 15కుక్కలకు వాక్సిన్ చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యసిబ్బంది సీ హెచ్. కొండారెడ్డి, యు. కిరణ్ కుమార్, సీ హెచ్. శరత్ బాబు, మొబైల్ డాక్టర్ కె. వాసంతి తదితరులు పాల్గొన్నారు.

మహాచండిగా పోలేరమ్మ

విశాలాంధ్ర:-మనుబోలు : మనుబోలు కోదండరామపురం దేవాంగ వీధిలో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారికి దేవి శరన్నవరాత్రుల సందర్భంగా విశేషంగా అమ్మవారికి పంచామృతాలతో పసుపు కుంకుమలతో సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా వేముల దిలీప్,గోపికృష్ణ, శ్రీనివాసులు బ్రదర్స్ వ్యవహరించారు. అధిక సంఖ్యలో మహిళలు, పాల్గొని సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

మార్కెట్ బాధితులకు సిపిఐ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : సంతపేట మార్కెట్ కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయిన బట్టల షాప్స్ బాధితులకు పరామర్శించిన సిపిఐ నాయకులునష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగాఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు జమలయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సంతపేట మార్కెట్లో బట్టలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న మహిళలు కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల తమ అంగట్లో ఉన్న బట్టలు వస్తువులు కాలి బూడిద అయిపోయినాయి దాదాపు 30 అంగళు ఉన్నాయి వీళ్లంతా పూర్తిగా నష్టపోయారు వీళ్ళకి వెంటనే అన్ని విధాలుగా ఆదుకోవాలి ప్రతి కుటుంబానికి రెండు లక్షలు నష్టపరిహారం కింద ఇవ్వాలి ఇలాంటి మళ్లీ జరగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపట్టాలి వీళ్ళకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ఇచ్చేంతవరకు బాధితుల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షానవాజ్, షాజహాన్ బాధితులు పద్మ, అనిత, కుమారి, సీమ, సురేఖ, జ్యోతి, కవిత, లక్ష్మి, మునీంద్ర తదితరులు పాల్గొన్నారు

అన్యాయానికి గురైన కార్యకర్తలకు అండగా నిలవడానికే డిజిటల్ బుక్

విశాలాంధ్ర-కందుకూరు : పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్యాయానికి గురి అయిన కార్యకర్తలకు అండగా ఉండాలనే సంకల్పంతో డిజిటల్ బుక్ ను తీసుకురావటం జరిగిందని వైయస్సార్సీపీ నాయకులు అభిప్రాయపడ్డారు. నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాలు మేరకు కందుకూరు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో జరిగిన డిజిటల్ బుక్ ఆవిష్కరణలో నాయకులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కార్యకర్తలందరికి చేరువచేసే దానిలో భాగంగా డిజిటల్ బుక్ ఆవిష్కరణ జరిగినది. ఈ డిజిటల్ బుక్ రెండు విధాలుగా పని చేస్తుందని తెలిపారు. డిజిటల్ బుక్ పోర్టల్ digitalbook.ysrcp.comలో ఫిర్యాదు చేయవచ్చు ఫోటోలను,ఆధారాలను అప్లోడ్ చేయవచ్చు. రెండో విధానముగా ఐ వి ఆర్ ఎస్ ఫోన్ నెంబర్ 040-49171718 ద్వారా కూడా కార్యకర్తలు ఫిర్యాదు చేయవచ్చు ఇవన్నీ డిజిటల్ బుక్ లో నిక్షిప్తమవుతాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కార్యకర్తలను ఇబ్బందులు పాలు చేసిన వారిని చట్ట ప్రకారం పనిష్మెంట్ కు గురి చేస్తామని అధ్యక్షులు వారు చెప్పిన విధంగా ఉంటుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అప్రజాస్వామికంగా చేస్తున్న దౌర్జన్యాలు నిలదీసేందుకు డిజిటల్ బుక్ ఉపయోగ పడుతుందని అభిప్రాయపడ్డారు. మండల కేంద్రాలలో కూడా డిజిటల్ బుక్ ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూతు కమిటీ కార్యదర్శి గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు చంద్రమౌళి, జిల్లా సెక్రెటరీ చీమల రాజా, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పాశం కొండయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వల్లూరీ కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు చనమాల కోటేశ్వరరావు, జిల్లా మున్సిపల్ సెక్రెటరీ నగళ్ల నారయ్య, క్రిస్టియన్ మైనార్టీ సెల్లు నియోజకవర్గ అధ్యక్షులు ఉచ్చులూరి రవీంద్ర, ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ గేరా మనోహర్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు దగ్గుమాటి కోటయ్య, జిల్లా నాయకులు కూరపాటి వెంకట్రామిరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు యడ్ల మాధవరెడ్డి, పట్టణ సీనియర్ నాయకులు చింతలపూడి సురేష్ బాబు,డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు చింతలపూడి సుధాకర్, మైనారిటీ అధ్యక్షులు షేక్ రహీం, కన్వీనర్ కానాల ప్రసాద్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తుల్లూరి ఆదిలక్ష్మి,అంగనవాడి నియోజకవర్గ అధ్యక్షురాలు దేవరకొండ ఆదిలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు వసంత లక్ష్మి, పట్టణ కార్యదర్శి షేక్ బికారి, సీనియర్ నాయకులు షేక్ దస్తగిరి భాష, సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డం రెడ్డి మదన్మోహన్ రెడ్డి, కన్వీనర్ కరేటి సుబ్బారావు, ఆలూరి సుందర రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి

విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రమైన కలువాయి గ్రంథాలయం నందు ఆదివారంగుర్రం జాషువా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్చార్జి పి సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేనలో చేరికలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న పాలనను చూసిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు జనసేన పార్టీలో చేరుతున్నారని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. ఆదివారం ముత్తుకూరు కట్ట కింద గిరిజన కాలనీలోని వైసీపీకి చెందిన సుమారు 30 గిరిజన కుటుంబాలు జనసేనలో చేరారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి కూటమిలో భాగంగా పవన్ కళ్యాణ్ వేసే ప్రతి అడుగులో కూడా ఆయన వెంట నడిచేందుకు రాష్ట్రం కోసం ,యువత కోసం, రైతుల కోసం ,మహిళల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చేసిన పోరాట ఫలితమే ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడడం జరిగిందని ఆయన తెలిపారు. అందులో భాగంగా ఆయన వెంట నడిచి ఆయన యొక్క దిశ నిర్దేశాన్ని అనుసరిస్తూ గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసే విధంగా గ్రామాలను అభివృద్ధి చేసుకునే విధంగా మేము సైతం అంటూ ఈరోజు ఇంతమంది జనసేన పార్టీలో చేరడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి కూడా ఒక గాజు గ్లాస్ ని కూడా ఇవ్వడం నిజంగా ఆనందంగా ఉందన్న రు. ఇదే ఉత్సాహంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కూటమి ప్రభుత్వాన్ని కూటమి నాయకులని గెలిపించే దిశగా మేమందరం కూడా సమిష్టిగా కృషిచేసి మా వంతు మేం అండగా నిలబడతామని చెప్పడం నిజంగా ఎంతో ఆనందించాల్సిన విషయం అన్నారు. ఇదే విధంగా ప్రతి ఒక్కరు కూడా కలిసికట్టుగా మన రాష్ట్రం కోసం నిలబడతారని మీ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు పవన్ కళ్యాణ్ తరపున స్థానిక నాయకుల తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అన్నరు.అదేవిధంగా మీకు ఎప్పుడూ కూడా జనసేన పార్టీ అండగా ఉంటుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండలం జనసేన పార్టీ మహిళా నాయకురాలు కుడుముల రాణమ్మ, కత్తి చార్ముడెమ్మ, కత్తి నరసమ్మ, బూదురు శైల, చిట్టేటి రమ ణమ్మ, తీరమ్ శెట్టి శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ బుక్"క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : వై.యస్.ఆర్ సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపిలుపు మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ కార్యాలయం నందు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మమరియు నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి "డిజిటల్ బుక్" క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, నెల్లూరు జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, మరియు నెల్లూరు రూరల్ నియోజకవర్గ అను బంధ సంఘాల అధ్యక్షులు, నెల్లూరు రూరల్ మండలం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుర్రం జాషువా జయంతి

విశాలాంధ్ర-కావలి: రాజు రాతిలో జీవించు కవి జన నోటిలో ప్రకాశించు. కవి కోకిల, నవయుగ కవి చక్రవర్తి, పద్మభూషణ్ దళిత వర్గ జ్వాలాస్ఫూర్తి గుర్రం జాషువా జయంతి సందర్భంగా విశ్వశాంతి పాఠశాలలో తెలుగు ధ్యానపీఠం ఆధ్వర్యంలో జయంతి వేడుక నిర్వహించారు ఈ కార్యక్రమానికి తెలుగు ధ్యానపీఠం అధ్యక్షులు డాక్టర్ జిల్లా శ్రీనివాసులు లోక్ అదాలత్ సభ్యులు మాల కొండ రెడ్డి కరస్పాండెంట్ రమణయ్య రోటరీ క్లబ్ సభ్యులు మల్లికార్జున్ రావు సామాజిక కార్యకర్త మురళి పాల్గొన్నారు కార్యక్రమంలో ముందుగా జాషువా చిత్రపటానికి పూలమాలలు ధరించి ఆయనని స్మరించుకున్నారు అతిథి మాల కొండారెడ్డి మాట్లాడుతూ పాముకి పాలు చీమకి చక్కెర పెట్టే ధర్మ భూమిలో దళితుడన్న మాట వింటే భారతమాత కూడా ఉలిక్కిపడుతుంది అని తన జీవిత ఘోషను ప్రపంచానికి తన గబ్బిలం కవిత్వం ద్వారా సందేశాన్ని ఈశ్వరుడికి పంపాడు. పిరదోసి ద్వారా కవి ఎద విలాపాన్ని వ్యక్తపరిచాడు. మతాల మత్తు కులాల కుళ్ళు మధ్య నలిగిన బావ ఆవేశమే జాషువా కవిత్వ జ్వాల ప్రవాహం. అని కొనియాడారు. కార్యక్రమంలో కార్యక్రమములో సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

శ్రీవారి వాహన సేవలో వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తిరుమల క్షేత్రంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో ఐదో రోజైన ఆదివారం ఉదయం మలయప్పస్వామి మోహిని అవతారంలో దర్శనం కల్పించారు. స్వామివారి వాహన సేవలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు పాల్గొన్నారు. మలయప్ప స్వామి అద్భుతమైన మోహినీ అలంకారంలో, సర్వాలంకార భూషితుడై భక్తులను కటాక్షించారు. స్వామివారి పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు కూడా అలంకృతుడై భక్తులకు అభయం ఇచ్చారు. స్వామివారి వాహన సేవను వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

శ్రీ వాసవి అమ్మవారి సేవలో ఇంటూరి దంపతులు

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు దసరా పండుగ సందర్భంగా జరుగు దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా కందుకూరులోని పెద్ద బజారులో ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు రాజా స్వామి ఆలయ మర్యాదలతోపూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పూజ అనంతరం అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. ఆలయ ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహం దంపతులు, ఎమ్మెల్యే దంపతులను సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. సౌజన్య ప్రత్యేకంగా ఆర్యవైశ్య మహిళలతో కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొని లలితా సహస్రనామ పారాయణం చేశారు. ఆ తర్వాత ఆమెకు అమ్మవారి పసుపు కుంకుమను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దేవీ శరన్నవరాత్రుల్లో దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. అమ్మవారికి చేసిన గాజుల అలంకారం ఎంతో చక్కగా ఉందని ప్రశంసించారు. వాసవి మాత ఆశీస్సులతో కందుకూరు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, చక్కా వెంకట కేశవరావు, కాకుమాని ప్రవీణ్ కుమార్, కోటా కిషోర్, విపిజి సుకుమార్ గుప్తా, మురారిశెట్టి వెంకటసుబ్బారావు, తాత లక్ష్మీనారాయణ, కొత్తూరి సుధాకర్ రావు, గుర్రం అల్లూరయ్య బ్రదర్స్, కంకణాల వెంకటేశ్వర్లుతో పాటు ఆర్యవైశ్య మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అక్టోబర్ 10న ఎర్రచీర సినిమా విడుదల

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : దీపావళికి వారం ముందే అక్టోబర్ 10న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న ఎర్రచీర ది బిగినింగ్ సినిమాను ప్రతి ఒక్కరు చూడాలని డైరెక్టర్ సుమన్ బాబు కోరారు. ఆదివారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బేబి దమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్టైన్మెంట్స్ శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "ఎర్రచీర – ది బిగినింగ్". ఈ సినిమాలో నటుడు రాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని నటించిందన్నారు. ఎర్రచీర – ది బిగినింగ్" మూవీకి సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్ర పోషించానని చెప్పారు. మదర్ సెంటిమెంట్, హార్రర్, యాక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కిందని పేర్కొన్నారు. ఈ సినిమాలో నటీనటులు బేబి సాయి తేజస్విని, సుమన్ బాబు, శ్రీరామ్, కమల్ కామరాజు, కారుణ్య చౌదరి, అయ్యప్ప పి శర్మ , సురేష్ కొండేటి, రఘుబాబు నటించారన్నారు. ఇటీవలే ఈ సినిమా సెన్సార్ కూడా పూర్తి చేసుకుందని సినిమా చూసిన సెన్సార్ టీమ్ చిత్ర బృందాన్ని అభినందించారు. ఇంటర్వెల్ బ్యాంగ్, క్లైమాక్స్ హైలైట్గా నిలిచాయన్నారు హారర్ బ్యాక్ డ్రాప్ లో మదర్ సెంటిమెంట్ తో తీసిన ఈ లేడీ ఓరియెంటెడ్ సినిమా అందరూ కలిసి చూసే కుటుంబ కథా చిత్రంగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ తప్పకుండా థియేటర్ కి వచ్చి చూడాలని కోరారు. ప్రమోషన్స్ జోరు పెంచుతున్నామని, అక్టోబర్ 3న రిలీజ్ ట్రైలర్ విడుదల చేసి, అక్టోబర్ 5 న విజయవాడలో గ్రాండ్ గా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తామని తెలిపారు. 25 కళా సంఘాల అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ చిన్న సినిమాలను కూడా సినిమా హాలు యాజమాన్యం, ప్రజలు ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వ చిన్న సినిమాలకు ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో శివలంకి జనార్దన్, నెల్లూరు సినిమా అసోసియేషన్ అధ్యక్షుడు రావూరు వెంకట్ నటులు, ఎన్ సి ఏ మెంబర్ మీరాకీల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన సోమిరెడ్డి

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద జాతిపిత మహాత్మా గాంధీ నూతన విగ్రహాన్ని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు ఆర్యవైశ్య సంఘం నాయకుడు గుర్రం మీరా మధు ఆధ్వర్యంలో వైశ్యులు, పట్టణ ప్రజలు హాజరయ్యారు. ఈ సభలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ గాడ్సే చేతిలో మృతి చెందాడన్నారు. నెల్లూరు జిల్లాలో ని పల్లిపాడు గ్రామాన్ని అప్పట్లో మహాత్మా గాంధీ సందర్శించారన్నారు. ప్రపంచం ఉన్నంతవరకు గాంధీని మర్చిపోరని పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు మంచి వాళ్ళని కొనియాడారు. పొదలకూరు వైద్యశాలలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పొదలకూరు, కలువాయి, చేజర్ల, రాపూరు మండలాలకు చెందిన వారు డయాలసిస్ చేయించుకు నేందుకు నెల్లూరుకు వెళ్ళవలసిన అవసరం లేదన్నారు. పొదలకూరు పీహెచ్సిని, సి హెచ్ సి చేశామన్నారు. గత ప్రభుత్వంలో దక్షిణ కాలువ ను ఆపేశారని తెలిపారు. పొదలకూరులో స్మశాన వాటికకు సిమెంట్ రోడ్డు మంజూరు చేస్తామన్నారు. సి ఎస్ ఆర్ కంపెనీని అడిగి పొదలకూరు హాస్పిటల్ కు జనరేటర్, ఏసి బెడ్స్, వాషింగ్ మిషన్ వంటివి ఏర్పాటు చేశామని తెలిపారు.పొదలకూరు నిమ్మకాయల మార్కెట్లో 24 దుకాణాలు ఏర్పాటు చేశామని మార్కెట్ కు కాంపౌండ్ వాల్ కట్టించామని సిమెంట్ రోడ్లు వేయించామని తెలిపారు. రాజకీయాల్లో పనిచేసేవారు, పనిచేయని వారు ఉంటారని,కానీ ప్రతి ఒక్కరికి మానవత్వం ఉండాలన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 2600 మంది గిరిజనులకు ఆధార్ కార్డులు ఇప్పించామని చెప్పారు. అనంతరం సోమిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ పొదలకూరులో గాంధీ విగ్రహం ఏర్పాటుచేసిన ఆర్యవైశ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జీఎస్టి తగ్గడం వల్ల ప్రజలు కు భారం తగ్గిందని, అన్ని దుకాణాల్లో వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు తగ్గిస్తున్నారో లేదో తెలుసుకోవాలన్నారు అక్టోబర్ 4 నుంచి ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయలు అందిస్తామని, ఈ లోగా వారి లైసెన్సులు వంటి వాటితో అప్లై చేసుకోవాలన్నారు. ఆక్వా రైతులు కూడా అక్టోబర్ 16 లోపల అప్లై చేసుకోవాలన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం లో వేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో 32 వేల 142 కోట్ల రూపాయలు పెన్షన్ల రూపంలో అందిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ కు పరిశ్రమలు వస్తున్నాయన్నారు. పొదలకూరు టిడిపి మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు మంచి గాంధీ విగ్రహాన్ని సెలెక్ట్ చేసుకున్నారని, భావితరాలకు గాంధీ చరిత్ర చెరిగిపోనిదని అన్నారు.ఆర్యవైశ్య నాయకులు గుర్రం మీరా మధు మాట్లాడుతూ మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమం, సత్యాగ్రహం లాంటివి చేసి భారతదేశానికి స్వాతంత్రం తేవడం వల్ల మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నామని తెలిపారు. ఈ

మెడికవర్ హాస్పిటల్స్ లో 999/- కే హార్ట్ స్క్రీనింగ్ పరీక్షలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : వరల్డ్ హార్ట్ డే ని పరస్కరించుకొని మెడికవర్ హాస్పిటల్ గుండె వైద్య నిపుణుల బృందం డాక్టర్ అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ జయరామయ్య, డాక్టర్ "మనోహర్ రెడ్డి, డాక్టర్ బాలకృష్ణ రెడ్డి, డాక్టర్ వరుణ్ గారు చిల్డ్రన్స్ పార్క్ నందు వాకర్స్, సీనియర్ సిటిజన్స్ యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్స్ మాట్లాడుతూ గుండె జబ్బులు నేటి సమాజంలో వేగంగా పెరుగుతున్నాయి. క్రమం తప్పని వ్యాయామం, దురలవాట్లకు దూరంగా ఉండుట, సమతుల ఆహారం, ఆరోగ్య పరీక్షల ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ప్రజల్లో గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం" అని పేర్కొన్నారు. మెడికవర్ ఆస్పత్రి తరపున ప్రజలందరు రూ /- 999 హార్ట్ స్క్రీనింగ్ ప్యాకేజీ ని వినియోగించు చుకొని గుండె సంబంధిత వ్యాధులను ముందు గానే గుర్తించి వైద్యం తీసుకోవాలని ఈ గుండె స్క్రీనింగ్ సేవలను నెల్లూరు, ఒంగోలు కడప మరియు తిరుపతి పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని వారు సూచించారు. వరల్డ్ హార్ట్ డే దినోత్సవాన్ని పురస్కరించుకుని, మెడికవర్ హాస్పిటల్స్ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఒక ప్రత్యేక హెల్త్ చెకప్ ప్యాకేజీని అందిస్తోంది. ఈ ప్యాకేజీ ద్వారా ప్రజలు తమ ఆరోగ్యాన్ని తక్కువ ఖర్చుతో సమగ్రంగా గుండెను పరీక్షించుకునే అవకాశం కల్పిస్తోందన్నారు.కేవలం రూ. 999/- రూపాయలు మాత్రమే చెల్లించి ఈ ప్యాకేజీని పొందవచ్చు. ఈ ప్యాకేజీలో కింద పేర్కొన్న ముఖ్యమైన పరీక్షలు మరియు కన్సల్టేషన్లు అందుబాటులో ఉంటాయ న్నారు. ర్యాండమ్ బ్లడ్ షుగర్లిపిడ్ ప్రొఫైల్: టోటల్ కొలెస్ట్రాల్, హెచ్.డి.ఎల్ కొలెస్ట్రాల్, ఎల్.డి.ఎల్ కొలెస్ట్రాల్, వి.ఎల్.డి.ఎల్ కొలెస్ట్రాల్ మరియు టోటల్ సి.హెచ్.ఓ.ఎల్/హెచ్.డి.ఎల్ నిష్పత్తి, ట్రైగ్లిసరైడ్స్,ఈ.సి.జి 2డి ఎకో, టీ ఎం టిసీరం క్రియాటినిన్ ఉంటాయన్నారు.. ఈ ప్యాకేజీ ఆఫర్ అక్టోబర్ 31 , 2025 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని పూర్తి వివరాల కోసం 04068334455 నంబరుకు సంప్రదించవచ్చు.

నెల్లూరులో భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలు

యువత ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకువెళదామని , ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా యువతకు పిలుపునిచ్చారు. ఆదివారం స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. షహీద్ సర్దార్ భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత దేశంలో వాస్తవ పరిస్థితులను అవగాహన చేసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. అన్యాయం, అక్రమాలపై ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. భగత్ సింగ్ యువతలో చైతన్యాన్ని కోరుకున్నారని ఆయన త్యాగాలను వివరించారు. యువత భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం భగత్ సింగ్ చిత్ర పటానికి నివాళులర్పించి నినాదాలు చేశారు.

కావలి సబ్ జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు



విశాలాంధ్ర-కావలి: కావలి మండల న్యాయ సేవాధికారిక ఛైర్మన్ ఎ. గీతా వాణి ఆదేశాల మేరకు మండల లీగల్ ఎయిడ్ మెంబరు ఐ. సాయి ప్రసాద్ సబ్ జైలు నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి ప్రసాద్ మాట్లా డుతూ చెడు అలవాట్లకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి ప్రవర్తన తో నడచుకొని సమాజంలో గౌరవంగా జీవించా లని అక్కడ వున్న ఖైదీలకు తెలిపారు. నేర ప్రవృత్తికి దూరంగా వుండాలని, అలాగే ప్రభుత్వం వారు అందించే ఉపాధి అవకాశాలు వినియోగించు కొని జైలు నుంచి బైటికి వెళ్లి న తర్వాత సమాజంలో గౌరవంగా జీవించాలని అక్కడ వున్న రిమాండు ఖైదీలకు వివరించారు. ఈ కార్య క్రమంలో పి యల్ సి. హెచ్ అశోక్, జైలు సూపరిన్ టెండెంట్ చిన సుబ్బయ్య, జైలు సిబ్బంది ఖైదీలు పాల్గొన్నారు.